క్లుప్తంగా

వేంకటేశ్వరస్వామి ఆలయానికి బంగారం వితరణ



కేటీదొడ్డి: మండలంలోని వెంకటాపురంలో కొండపై వెలసిన శ్రీపాగుంట లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయానికి గద్వాలకు చెందిన పవన్ కుమార్ 1తులం బంగారాన్ని అమ్మవారి కీరిటం నిమిత్తం శనివారం ఆలయ సిబ్బందికి అందజేశారు. అనంతరం వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శేషవస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పెద్దలు పాల్గొన్నారు.

రాగిజావా, బెల్లం అందజేత



కేటీదొడ్డి: మండలంలోని పాఠశాలలకు శనివారం ఎంఈఓ సురేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు రాగిజావా, బెల్లంను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మెనూలో భాగంగా అందించాలని వారు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీలు యుగంధర్, పాపయ్య, ఉపాధ్యాయులు ఏలీషా, శ్వేత, గీతాంజలి, లక్ష్మీ, శ్రీధర్, మహేశ్వర్, నవీన్ ఉన్నారు.

అయ్యప్ప స్వాముల మాలధారణ



అలంపూర్ రూరల్: అలంపూర్ పట్టణానికి చెందిన స్వాములు అయ్యప్ప మాలాధారణ చేపట్టారు. కర్నూల్ భాగ్యనగర్‌లోని చిన్న అయ్యప్పస్వామి మందిరంలో శనివారం ఎల్లయ్య, లక్ష్మీనారాయణ గురుస్వాములు ఆధ్వర్యంలో రఘు, గణేష్, శశిధర్, శ్రీహరి, దినేష్, వికాస్‌లకు మాలను చేపట్టారు. బాల బ్రహ్మేశ్వర స్వామి సన్నిధిలో అయ్యప్ప స్వాములు ఉదయం, సాయంకాలం గణపతి, అయ్యప్ప, కుమారస్వామి చిత్ర పటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలు



అయిజ: గొర్రెలకు, మేకలకు పారుడురోగం రాకుండా నివారించేందుకు మండలంలోని వివిధ గ్రామాల్లో వెటర్నరీ సిబ్బంది టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం మండల కేంద్రంలో వెటర్నరీ సిబ్బంది గొర్రెలకు, మేకలకు టీకాలు వేశారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ స్వరూపారాణి టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొత్తం 699 గొర్రెలకు, 45 మేకలకు టీకాలు వేసినట్లు తెలిపారు. గొర్రెలు, మేకల యజమానులు మూగ జీవాలకు టీకాలను తప్పనిసరిగా వేయించాలని కోరారు.

సకల జనుల సభకు తరలిన మండల ప్రజలు

ధరూరు: గద్వాల జిల్లా కేంద్రంలోని మేల చెరువు క్రాస్ రోడ్డులో నిర్వహించిన సకల జనుల విజయ సంకల్ప సభకు ధరూరు మండలం నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

ప్రతి ఓటరుకు పోల్ స్లిప్ అందాలి



పాన్‌గల్: అర్హులైన ప్రతి ఓటరుకు పోల్ స్లిప్ అందించాలని తహసీల్దార్ రాంబాయి బీఎల్ఓలకు సూచించారు. శనివారం మండల కేంద్రంలో పోల్ స్లిప్‌ల పంపిణీని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా వచ్చిన పోల్ స్లిప్‌లను ఆయా ఓటర్లకు తప్పక అందించాలన్నారు. విధుల నిర్వహణలో అలసత్వం వహించే బీఎల్ఓలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ మహేష్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

వీపనగండ్ల: మండల కేంద్రంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అనువుగా బీఎల్ఓలు ఓటర్ స్లిప్‌లను శనివారం పంపిణీ చేశారు. గ్రామంలో మొత్తం 5 పోలింగ్ బూతులను అధికారులు ఏర్పాటు చేశారు. ఇందులో 3,714 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కార్యక్రమంలో బీఎల్ఓలు సుగుణబాయి, సువర్ణ, మహేశ్వరి, ఎల్లమ్మ, కమల తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల రూరల్: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల సంక్షేమాభివృద్ధి సాధ్యమవుతుందని, గత పదేళ్లుగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని, మరోసారి కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం గద్వాల పట్టణం, గద్వాల, ధరూరు, గట్టు, కేటీదొడ్డి, మల్దకల్ మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పాలన అంటేనే స్కాముల పాలన గుర్తుకొస్తుందని విమర్శించారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా కాంగ్రెస్‌పార్టీ పరిపాలన చూశామని, గత పదేళ్లుగా సీఎం కేసీఆర్ అవినీతి అక్రమాలకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్నారన్నారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా షీ టీం బృందాలు ఏర్పాటు చేసి పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టారన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతుందన్నారు. అవినీతికి మారుపేరుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలకు మోసపోతే పూర్తిగా నష్టపోతామని, మరోసారి తనను ఆశీర్వదించి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రజలందరూ విచక్షణతో ఆలోచించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌ను, ఇక్కడ తనను గెలిపించాలని కోరారు. గద్వాల మండలం అనంతపురం గ్రామంలో శనివారం రాత్రి మహిళా ఆశీర్వాద సభ నిర్వహించారు. మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

బీఆర్ఎస్‌లోకి గడ్డం కృష్ణారెడ్డి..

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు గడ్డం కృష్ణారెడ్డి ఇంటికెళ్లి కృష్ణమోహన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



గద్వాల మండలం అనంతపురం మహిళా ఆశీర్వాద సభకు తరలివచ్చిన మహిళలు



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డిని పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

బీఆర్ఎస్‌తోనే పట్టణాభివృద్ధి..

గద్వాల పట్టణ ప్రజలందరూ బీఆర్ఎస్ వైపే ఉన్నారని బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గద్వాల పట్టణాభివృద్ధి సాధ్యపడుతుందని మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ అన్నారు. పదేళ్లుగా గద్వాల పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకున్నామని, మరింత అభివృద్ధి చెందాలంటే సీఎం కేసీఆర్ నాయకత్వంలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రావాల్సిన అవసరముందన్నారు. ఎమ్మెల్యే తనయుడు సాకేత్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గద్వాల మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీనాయకులు, కౌన్సిలర్, దౌలు పాల్గొన్నారు.

కారుమనదే..సర్కారు మనదే

గట్టు: కారు మనదే, సర్కారు మనదే అని, ఓటర్లు మరో మారు బీఆర్ఎస్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గద్వాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం పెంచికలపాడు, ఆరగిద్ద, గొర్లఖాన్‌దొడ్డి, తప్పెట్లమొర్సు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతు పక్షపాతిగా వ్యవహరించినట్లు తెలిపారు. రైతు సంక్షేమ కోసం 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబీమా, రైతు బంధు పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. చేనేత కార్మికులను గత ప్రభుత్వాలు విస్మరించాయని, సీఎం కేసీఆర్ చేనేత కార్మికులకు అండగా నిలిచినట్లు తెలిపారు. పేదలకు ఉచితంగా బీమా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ జంబురామన్‌గౌడు, ఎంపీపీ విజయ్‌కుమార్, జెడ్పీటీసీ బాసు శ్యామల, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు హనుమంతు, బీఆర్ఎస్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సర్పంచులు శశికళ, యోగేశ్వరి, కృష్ణయ్యగౌడు, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, అంగడి బస్వరాజు, గద్వాల తిమ్మప్ప, మహానందిరెడ్డి, వెంకటన్నగౌడు, రామునాయుడు, బజారి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రాణాలకు తెగించి పోరాడిన

● మాజీ ఎంపీ మందా జగన్నాథం

ఎర్రవల్లిచౌరస్తా: తెలంగాణ ఉద్యమంలో గుండె ఆపరేషన్ చేయించుకొని చావును కూడా లెక్కచేయకుండా రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి పోరాడినట్లు మాజీ ఎంపీ మందా జగన్నాథం అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో తొమ్మిదేళ్లుగా అవమానాలు, ఈర్ష్యలు, ఈసడింపులు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీచుపల్లిలో ఘన స్వాగతం పలికారు. బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ద్విచక్ర వాహనాల ద్వారా బీచుపల్లి ఆలయం నుంచి తన స్వ గ్రామమైన కొండేరుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆంధ్ర ప్రాంత ఎంపీలను అడ్డుకొని తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ధనవంతులకే అవకాశం ఇస్తున్నారని, భూదందా పేరుతో తీవ్రంగా అవినీతి పేరుకుపోయిందన్నారు. తన పూర్తి మద్దతు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్‌కుమార్‌కు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సంపత్‌కుమార్, గడ్డం ప్రకాష్‌రెడ్డి, నాయకులు మందా శ్రీనాథ్, బల్గెర నారాయణరెడ్డి, సోమనాద్రి, జోగుల రవి, రుక్మాందర్‌రెడ్డి, వెంకటేష్, జయచంద్రారెడ్డి, రాజీకుమార్, ఇస్మాయిల్, రాజు, ఆంజనేయులు, శ్రీనివాసులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీకమాసం పూజలు



ఆంజనేయస్వామిని దర్శించుకుంటున్న భక్తులు



ఆలయ ధ్వజస్తంభం ముందు దీపాలను వెలిగిస్తున్న భక్తులు

ఎర్రవల్లిచౌరస్తా: బీచుపల్లి పుణ్యక్షేత్రంలో భక్తులు కార్తీకమాసం పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీకమాసంలో మొదటి శనివారం కావడంతో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో బీచుపల్లికి చేరుకొని పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం శివాలయం, కోదండరామస్వామి ఆలయం, అభయాంజనేయస్వామి దర్శించుకున్నారు. ఆలయాల ముందు, కృష్ణానది దగ్గర కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

రాష్ట్రస్థాయి విజేతగా అమరవాయి విద్యార్థి



మల్దకల్: మండలంలోని అమరవాయి హైస్కూల్‌కు చెందిన కేశవర్ధన్ రాష్ట్ర స్థాయి విజేతగా నిలిచినట్లు ఉపాధ్యాయురాలు అనిత తెలిపారు. గద్వాల జిల్లా స్థాయిలో నిలిచిన విద్యార్థులకు శనివారం హైదరాబాద్‌లో 'మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో 33 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు వారిలో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి అమరవాయి హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థి కేశవర్ధన్ పొందాడని తెలిపారు. బహుమతిగా రూ.12 వేలు గాంధీ గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ గున్నా రాజేందర్ చేతుల మీదుగా అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

వైభవంగా గుర్రోనిపల్లి లక్ష్మమ్మ జాతర

ధరూరు: మండలంలోని గుర్రోనిపల్లిలో లక్ష్మమ్మ జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ప్రతే ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలి రావడంతో పండగ వాతావరణం నెలకొంది. సాయంత్రం గ్రామంలోని లక్ష్మమ్మ ఆలయం వద్ద భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో పలకల కోళ్లు, కోలాటం ఆటలు భక్తులను ఆకట్టుకున్నాయి. జాతరకు వచ్చే భక్తులకు సర్పంచ్ సవారన్న, ఉప సర్పంచు జనార్దన్‌లు ఏర్పాట్లు చేశారు. మిఠాయి దుకాణాలు, గాజుల అంగళ్ల వద్ద భక్తుల సందడి నెలకొంది.

లక్ష్మమ్మ జాతరకు హాజరైన జెడ్పీచైర్‌పర్సన్

ధరూరు: గుర్రోనిపల్లి లక్ష్మమ్మ జాతర సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, మాజీ మార్కెట్ యార్డు చేర్‌పర్సన్ బండ్ల లక్ష్మీదేవి, మధుసూదన్‌బాబు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆమె వెంట ఆలూరు ప్రకాష్ గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, రాజారెడ్డి, ఆంజనేయులు, జాకీర్, కుర్వ శ్రీను, ఆనంద్ గౌడ్, పరుశ ఉన్నారు.



గుర్రోనిపల్లిలో లక్ష్మమ్మ జాతరలో భక్తులు

ఆదిశిలా క్షేత్రంలో ప్రత్యేక పూజలు



ఆదిశిలా క్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

మల్దకల్: మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రధాన దేవాలయాల్లో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్దకల్ స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వరస్వామి, సద్దలోనిపల్లి కృష్ణస్వామి, కుర్తిరావులచెర్వు గట్టు తిమ్మప్ప, శేషంపల్లి శివసీతారామస్వామి, చర్లగార్లపాడు వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మధుసూదనాచారి, రమేషాచారి, రవిచారిలు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆదిశిలా క్షేత్రం, కృష్ణస్వామి ఆలయాలలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సత్యాచంద్రారెడ్డి, ఆలయ నిర్వహకులు అరవిందరావు, చంద్రశేఖర్‌రావు, నాయకులు మధుసూదన్‌రెడ్డి, తిమ్మారెడ్డి, సీతారామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బాబురావు, ఆలయ సిబ్బంది ఉరుకుందు, శ్రీను, రంగస్వామి, కృష్ణ తదితరులు ఉన్నారు.

చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ

కేటీదొడ్డి: ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో పోలీసులు వాహనాల తనిఖీ ముమ్మరంగా చేపట్టారు. శనివారం మండలంలోని రాష్ట్ర సరిహద్దు నందిన్నె చెక్ పోస్టు వద్ద ఎక్సైజ్ సీఐ ఖలీద్ ఆధ్వర్యంలోని తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి మద్యం, డబ్బు రాకుండా అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ చక్రవర్తి, శ్రీను, రేఖరెడ్డి, జగదీష్, ఐటీబీపీ పోలీసు సిబ్బంది ఉన్నారు.



నందిన్నె చెక్‌పోస్టు తనిఖీ చేస్తున్న పోలీసు సిబ్బంది

సేవా దృక్పథం అలవర్చుకోవాలి

గద్వాల అర్బన్: ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిల్లల కోసం తొలిమెట్టు కో ఆర్డినేటర్ శ్రీపతినాయుడు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పిల్లల కోసం తొలిమెట్టు కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శనివారం కేటాయించిన ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు చదవడం, రాయడం, నైపుణ్యాలు వంటివి నేర్పించాలని సూచించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 కో ఆర్డినేటర్ జగన్‌మోహన్, అధ్యాపకులు సురేష్‌బాబు, దేవూజ, చంద్రశేఖర్ ఉన్నారు.



ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు నియామక పత్రాలను అందజేస్తున్న శ్రీపతినాయుడు

మద్యం తరలిస్తున్న వ్యక్తులు అరెస్టు

ధరూరు: ఎన్నికల్లో భాగంగా ఎక్సైజ్ పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీలో మద్యంతో పాటు వాటిని తరలిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్‌హెచ్ఓ గోపాల్ తెలిపారు. శుక్రవారం రాత్రి డీటీఎఫ్ గద్వాల పోలీసుల బృందం చిన్న చింతరేవుల వద్ద అక్రమంగా మద్యం తరలిస్తున్న మూడు ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. వారితో 51.84 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. చిన్నపాడు గ్రామానికి చెందిన లక్ష్మన్న, ఉప్పేరు గ్రామానికి చెందిన ముష్టి లక్ష్మన్న, గార్లపాడు శ్రీనులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



మద్యం బాటిళ్లతో పట్టుబడిన వారితో ఆబ్కారీ పోలీసులు

జోరుగా ఎన్నికల ప్రచారం

బీఆర్ఎస్‌తోనే గిరిజనుల అభివృద్ధి

కేటీదొడ్డి: బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక గిరిజనులు అన్ని రకాల అభివృద్ధి చెందారని, ప్రస్తుత ఎన్నికల్లో గిరిజనులు బీఆర్ఎస్ వెంట ఉంటారని గద్వాల మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ సురేష్ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని పూజారితండాలోని ఇంటింటికి, పొలాల వెంట తిరిగి గిరిజనులకు సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులపై వివరించారు. బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని కోరారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

అయిజ: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శనివారం పట్టణంలోని ప్రధాన రోడ్లపై ర్యాలీ నిర్వహించారు. అలంపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి విజేయుడుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఆరు గ్యారంటీలే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

గద్వాల అర్బన్: జిల్లా కేంద్రంలోని 8వ వార్డు లో శనివారం కాంగ్రెస్ అభ్యర్థి సరిత జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

మల్దకల్: నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ అన్నారు. శనివారం మల్దకల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభంజనం

సాక్షి నెట్‌వర్క్: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని, ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్‌కుమార్ అన్నారు. అలంపూర్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులను ఆయన కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. సీపీఐకి చెందిన పెదబాబుతో పాటు ఆ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్‌కు మద్దతు తెలిపారు. ఇటిక్యాల మండలంలోని మునుగాల, నక్కలపల్లి, కొత్తదేవరపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ చేశారు.

గ్రామాల్లో బీఎస్పీకి ప్రజాదరణ

మానవపాడు: గ్రామాల్లో బీఎస్పీకి ప్రజలు ఆదరణ చూపిస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి ప్రసన్నకుమార్ తెలిపారు. మండలంలోని కలుకుంట్ల, ఏ బుద్దిపాడు, మద్దూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని చాగాపురం, ఉదండాపురం, షాబాద్ గ్రా మాల్లో శనివారం ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ ఎస్ ప్రసన్న కుమార్ పార్టీ శ్రేణులతో కలిసి గడ ప గడపకు తిరిగి ఏనుగు గుర్తుకు ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

టీపీజేఏసీ కరపత్రాల విడుదల

అయిజ: పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో శనివారం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఈనెల 30న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడారు. ఉద్యమ పార్టీగా చెప్పుకొని రాజకీయ పార్టీగా మారి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు.

దళిత హక్కుల సాధన కోసం చలో ఢిల్లీ

అమరచింత: దళిత హక్కుల సాధన కోసం డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ తెలిపారు. పట్టణంలో దేశ వ్యాప్తంగా దళితుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకుపోయే విధంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ,గ్రామాల్లో నిర్వహిస్తున్నామన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లతో పాటు కార్పొరేట్ విద్యాసంస్థలలో అడ్మిషన్లు కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్‌కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు. హక్కుల సాధన కోసం నిర్వహించే కార్యక్రమంలో దళితులందరూ పాల్గొని సేకరించిన కోటి సంతకాల పత్రాలను రాష్ట్రపతికి అందించేందుకు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ఈ శ్యాంసుందర్, డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.



సంతకాలు సేకరిస్తున్న నాయకులు

వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు



వీపనగండ్ల: మండలంలోని వివిధ గ్రామాల్లో మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కల్వరాల, వీపనగండ్ల, పుల్గర్‌చర్ల గ్రా మాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఏ పీఎం బిచ్చన్న తెలిపా రు. కార్యక్రమంలో సీసీ బీరయ్య, వార్డు సభ్యులు నారాయణ రెడ్డి, బుక్కీపర్లు బాలీశ్వరయ్య, ప్రసాద్, నాగయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

పాన్‌గల్: జిల్లాలో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో శనివారం కేతేపల్లి పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ మాట్లాడారు. పేదలకు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణాలు, కొత్త రేషన్‌కార్డులు, 57 ఏళ్లకే వృద్ధాప్య పింఛన్లు వంటి సమస్యలు పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరణి లోపాలను సరిదిద్ది నూతన పాసుపుస్తకాలు పట్టాదారులకు ఇవ్వాలన్నారు. గ్రామంలోని బీసీ కాలనీలో నీటి వసతి కల్పించాలని కోరారు. ఆయా సమస్యలను పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలన్నారు.

నగదు మద్యం పట్టివేత

గద్వాల క్రైం: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శనివారం జిల్లా కేంద్రంలో పోలీసు సి బ్బంది తనిఖీలు ని ర్వహిస్తున్న క్రమంలో మద్యం, నగదు ను సీజ్ చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలి పారు. గద్వాల శివారులో ఇద్దరు వ్యక్తు లు ఎలాంటి బిల్లు లు, అనుమతి పత్రా లు లేకుండా రూ. 4లక్షల నగదు తీసుకెళ్తున్నారు. ఆ నగదుకు సంబంధించి పత్రాలు లేకపోవడంతో నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. రోడ్డు మార్గంలో రూ. 25 వేల మద్యం సీజ్ చేశామన్నారు.

పరామర్శ

ఎర్రవల్లిచౌరస్తా: ఎర్రవల్లి మండలంలోని వల్లూరుకు చెందిన పెద్దక్క అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సతీమణి మహాలక్ష్మీ, కుటుంబ సభ్యులను పరామర్శించారు.